ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.08-07-2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.
2. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల కోసం 303 కోట్ల 62 లక్షల రూపాయలు కేటాయించేందుకు రక్షణ శాఖ ఆమోదం తెలిపింది.
3. కేంద్ర చేనేత, జౌళి మంత్రిత్వ శాఖ ప్రకటించిన - జాతీయ చేనేత పురస్కారం -2024 కి గాను ఇద్దరు తెలంగాణ చేనేత కార్మికులు ఎంపికయ్యారు.
4. జర్మనీ, తెలంగాణ ప్రభుత్వాల మధ్య వివిధ రంగాల్లో అంతర్జాతీయ సహకారాలను విస్తరించడం వల్ల ఇరు వర్గాలకు ప్రయోజం చేకూరుతుందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.

---------------------------

**మహబూబాబాద్ జిల్లా**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా, సోమ్లా తండాలో, పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి - అయిదుగురు మంత్రులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని, మూడు నెలల్లో 21 వేల కోట్ల రూపాయల రైతుల రుణాలు మాఫీ చేశామని, వానాకాలం పంట సాగుకు 9వేల కోట్ల రూపాయల రైతు భరోసా కల్పించామని, మహిళల ఆర్థిక అభివృద్ధికి - వడ్డీ లేని రుణాలు మంజూరు చేశామని అన్నారు.

**పిటిసి/మహబూబాబాద్ జిల్లా**

---------------------------

**RAJNATH**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల కోసం 303 కోట్ల 62 లక్షల రూపాయలు కేటాయించేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆమోదం తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ల కోసం కంటోన్మెంట్ భూములను హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA)కి బదిలీ చేయాల్సి ఉంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం అందించే భూ బదిలీ పరిహారం కన్సాలిడెటండ్ ఫండ్ ఆఫ్ ఇండియా ఖాతాలోకి కాకుండా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు అనుబంధంగా కొత్తగా స్థాపించిన ఎస్క్రో ఖాతాలో జమ చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి - రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు రెండు సార్లు లేఖ రాశారు. కిషన్ రెడ్డి విజ్ఞప్తి మేరకు రక్షణ శాఖ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు అనుబంధంగా ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేసి, ఆ నిధులను స్థానికంగా మౌలిక సదుపాయలు మెరుగుపరచడానికి మాత్రమే ఖర్చు చేయాలని రాజ్ నాథ్ సింగ్ ఆదేశించారు.

**MIDDAY**

-----------------------

**THUMMALA**

కేంద్ర చేనేత, జౌళి మంత్రిత్వ శాఖ ప్రకటించిన - జాతీయ చేనేత పురస్కారం -2024 కి - తెలంగాణకు చెందిన ఇద్దరు చేనేత కార్మికులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారికి అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా 19 మంది చేనేత కార్మికులు ఎంపిక కాగా, అందులో మన తెలంగాణ నుంచి ఇద్దరికి పురస్కారాలు దక్కడం గర్వకారణమని మంత్రి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం, పుట్టపాక గ్రామానికి చెందిన గజం నర్మదకు చేనేత వస్త్రాల మార్కెటింగ్ విభాగంలో 8 కోట్ల రూపాయలు టర్నోవర్ చేసినందుకు నర్మదకు ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా నర్మద ఆకాశవాణితో మాట్లాడుతూ.. తన సంతోషం వ్యక్తం చేసింది.

----------- బైట్ నర్మద ------------

కాగా సహజ సిద్ధ రంగులను ఉపయోగించి GI ట్యాగ్ పొంది తేలియా రుమాల్ డిజైన్ తో పట్టుచీరను నేసిన అదే జిల్లాకు గూడ పవన్ - జాతీయ చేనేత అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పవన్ ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ.. తనకు ఈ పురస్కారం దక్కినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

------------- బైట్ దూడ పవన్ ----------

చేనేత రంగానికి పురస్కార గ్రహీతలు ఆదర్శంగా నిలిచారని మంత్రి అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తుమ్మల నాగేశ్వరరావు పునరుద్ఘాటించారు.

**MIDDAY**

-------------------------

**సిగాచి పరిశ్రమ**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా కంపెనీ ని ఈరోజు జాతీయ విపత్తు నివారణ సంస్థ బృందం NDMA సందర్శించారు. NDMA కేంద్ర బృందం కమిటీ సభ్యులు, సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరగడానికి గల కారణాలపై నిశితంగా పరిశీలించారు. పరిశ్రమలో జరిగిన భారీ ప్రమాదానికి గల కారణాలు అధ్యయనం చేయడంతో పాటు ఇటువంటి సంఘటనలు పరిశ్రమలలో పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్వహణ సంస్థ కమిటీ సభ్యులు సమీక్షించారు.

**SANGAREDDY PTC**

-----------------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

------------------------------

**ఖమ్మం జిల్లా**

ఖమ్మం నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఖమ్మం పట్టణంలో సుమారు 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని అన్నారు.

**పీటీసీ/ఖమ్మం**

-----------------------

## GADKARI

దేశంలో జాతీయ రహదారులను మరింత పర్యావరణ అనుకూలంగా మార్చడానికి, కార్బన్ ఉద్గారాలు తగ్గించడానికి - ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు జాతీయ రహదారుల వెంట 4 కోట్ల 78 లక్షలకు పైగా చెట్లను నాటారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఈరోజు ఫరీదాబాద్-నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయ కారిడార్ వెంబడి ఏక్ పెడ్ మా కే నామ్ 2.0 కింద జరిగిన మొక్కల పెంపకం కార్యక్రమంలో మాట్లాడుతూ.... జాతీయ రహదారులపై 2024-25 సంవత్సరానికి 60 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా కాగా, ఇప్పటివరకు 67 లక్షల మొక్కలు నాటి 112 శాతం లక్ష్యాన్ని సాధించినట్లుగా తెలిపారు.

**SOUND BYTE**

**NSD**

--------------------------

## SEETHAKKA

BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు - రాజకీయ అభద్రతతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వ్యక్తిగత దాడులకు పాల్పడుతున్నారని - రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆరోపించారు. ఈరోజు ములుగులో విలేకరులతో మాట్లాడుతూ సీతక్క... మంత్రిగా తన ఎదుగుదలను తారక రామారావు జీర్ణించుకోలేకపోతున్నారని

నిరాధారమైన ఆరోపణలు చేస్తూ, రాజకీయాల ద్వారా అభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు.

**------------ బైట్ మంత్రి సీతక్క -----------**

**PN**

-------------------------------

## DELEGATION

జర్మనీ ప్రభుత్వానికి చెందిన అధికారుల ప్రతినిధి బృందం - రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖల మంత్రి డాక్టర్ వివేక్ వెంకట స్వామితో ఈ రోజు మర్యాదపూర్వక సమావేశమైంది. TOMCOM ద్వారా జర్మనీ దేశం - తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా చేపడుతున్న ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ (TWP)లో భాగంగా ఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో పర్యటిస్తోంది. జర్మనీలో ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలో తెలంగాణ నుండి అర్హత కలిగిన అభ్యర్థులకు అవసరమైన ఉచిత జర్మన్ భాషా శిక్షణ, నర్సు ఉద్యోగ అవకాశాలను అందించడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా, జర్మనీ, తెలంగాణ ప్రభుత్వాల మధ్య వివిధ రంగాల్లో అంతర్జాతీయ సహకారాలను ముఖ్యంగా జర్మనీ ఆస్బిల్‌డంగ్ కార్యక్రమం కింద ITI విద్యార్థులకు విస్తరించడం ఇరు వర్గాలకు ప్రయోజం చేకూరుతుందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.

**PN**

----------------------------

## WEATHER

రాగల 24 గంటల్లో రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. మంచిర్యాల, నిజామాబాద్ జిల్లాల్లోని కొన్ని

చోట్ల రేపు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది.

**PN**

-------------------------

## WOMENS T20

మహిళల క్రికెట్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య నాల్గవ T20 అంతర్జాతీయ మ్యాచ్ రేపు మాంచెస్టర్‌లో జరుగుతుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-1తో ఆధిక్యంలో ఉంది. ఓవల్‌లో జరిగిన చివరి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఐదు పరుగుల తేడాతో విజయం సాధించింది.

**NSD**

----------------------------

### CLOSING ANNOUNCEMENT

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం.. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

----------------------------



**RAJNATH:** Defence Minister Rajnath Singh has approved utilisation of 303.62 crore rupees for various development works in Secunderabad Cantonment area. This funding is linked to proposed transfer of cantonment lands to Hyderabad Metropolitan Development Authority (HMDA) to facilitate the construction of elevated corridors in the region. The land transfer compensation —provided by the Telangana State government—will not go into the Consolidated Fund of India, Instead, will be deposited into a newly established Escrow account attached to the Secunderabad Cantonment Board. Union Minister Kishan Reddy had written twice to Defence Minister Rajnath Singh, urging compensation be used specifically for local infrastructure. The Ministry of Defence has now directed Cantonment Board

to set up the escrow account and focus expenditure on civic improvements. Union Minister Kishan Reddy expressed his gratitude to Defence Minister Rajnath Singh for approving finances, an official statement said today. MIDDAY13

**KTR:** BRS Working President K T Rama Rao (KTR) criticised Chief Minister Revanth Reddy for skipping an open debate on farmers' issues which the latter through challenge for a public debate on farmers and youth issues. Rama Rao arrived at the Somajiguda Press Club this morning with data and documents but no one from Congress party has appeared. Speaking to the media later Taraka Rama Rao accused Revanth of "running away from his own challenge" and failing to answer for ongoing agrarian crisis. He alleged that over 600 farmers had died by suicide under Congress government and that none of the six guarantees had been fulfilled even after 18 months. He also alleged Chief Minister was aiding Andhra Pradesh in diverting Telangana's river waters at the behest of TDP chief and its Chief Minister Chandrababu Naidu. MIDDAY 11

**WEATHER:** Heavy to very heavy rain accompanied by thunderstorm, lightning and gusty winds is likely to occur at isolated places in Adilabad, Komaram Bheem Asifabad, Nirmal districts of State during the next 24 hours. The Meteorological Centre said in its daily weather report today that heavy rain accompanied by thunderstorm, lightning and gusty winds is likely to occur at isolated places in Mancherial, Nizamabad districts of the State tomorrow. Thunderstorms accompanied by lightning are likely to occur at isolated places in Telangana during the next three days. Southwest monsoon has been weak over Telangana. PN 8



**TUMMALA:** Telangana handloom sector received national recognition as two of its talented artisans were selected for the prestigious National Handloom Awards-2024, announced by the Union Ministry of Handlooms and Textiles. State Minister for Handlooms and Textiles Tummala Nageswara Rao congratulated winners and

expressed pride over their achievements. Out of 19 awardees across the country, Telangana's Gajam Narmada and Guda Pawan have made the State proud with their exemplary contributions to the handloom industry. Gajam Narmada, hailing from Puttapaka village in Sansthan Narayanapuram mandal of Yadadri Bhvanagiri district, was recognised for achieving a remarkable turnover of 8 crore rupees in the handloom marketing sector. Guda Pawan was honoured for weaving a silk saree with traditional Teliya Rumal design—an art form that has been granted the Geographical Indication (GI) tag. Pawan's use of natural, ready-made dyes in this intricate work stood out as a model of innovation and cultural preservation in the handloom sector. Speaking on the occasion, Minister Tummala reaffirmed the state government's commitment to the welfare of handloom workers. MIDDAY 15

**TRIBUTES:** Rich tributes were paid to former chief minister Dr YS Rajasekhar Reddy on his birth anniversary in Hyderabad today.Chief Minister Revanth Reddy, Deputy Chief Minister Mallu Bhatti Vikramarka and prominent Congress leaders including TPCC president, MLC Mahesh Kumar Goud paid tributes at YSR Statue in Panjagutta. Ministers, MLAs, MLCs. Senior Congress KVP Ramachandra Rao, former Rajya Sabha member also paid floral tributes to Rajasekhar Reddy. The leaders remembered YSR's contributions to State. MIDDAY 7

**HAJ-APPLICATION:** The Haj Committee has officially opened application process for Haj 2026. Pilgrims can submit their applications through official Haj portal and via HAJ SUVIDHA mobile application. The online application window will remain open till the end of this month. Union Minority Affairs Ministry said it is mandatory to possess a machine-readable Indian Passport issued on or before the last date of application, and valid at least till December 2026 for people submitting an application. The committee has advised applicants to consider their preparedness carefully before applying. NSD 8

**GADKARI:** Government is taking several steps to reduce carbon emissions and make the National Highways more eco-friendly in the country. Over 4.78 crore trees have been planted and 70 thousand trees have been transplanted along National Highways so far across the country. This was stated by Union Road Transport and Highways Minister Nitin Gadkari while addressing a gathering during the plantation drive under Ek Ped Maa Ke Naam 2.0 along the Faridabad-Noida International Airport Corridor today. He added that the target for the year 2024-25 was 60 lakh trees, while 112 per cent of the target has been achieved by planting 67 lakh saplings along National Highways.**(BYTE-GADKARI) NSD 9**

**WOMEN'S T20 :** In Women's Cricket, the fourth T20 International between India and England will be played in Manchester tomorrow. India currently lead the five-match series 2–1. In the last match at The Oval, England exposed a few weaknesses in Indian line-up during their five-run win as Shafali and Harmanpreet both batters, failed to convert their starts into big scores, costing India momentum in the chase in the last match. NSD 6

**DAY ARCHERY:**s In Archery, former World No. 1 Deepika Kumari and Asian Games gold medallist Jyothi Surekha Vennam will lead India's charge at the Archery World Cup Stage 4 which starts in Madrid, Spain from today. A 16-member Indian squad is participating in the tournament. This is the final stage of the World Cup, offering archers a last chance to qualify for the World Cup Final in China's Nanjing in October. NSD 6

**SEETHAKKA:** State Panchayat Raj Minister Dr Danasari Anasuya Seethakka criticized BRS working president KT Rama Rao accusing him of spreading false propaganda and launching personal attacks out of political insecurity. Addressing a press conference at Mulugu constituency today, Seethakka said Taraka Rama Rao

cannot digest her rise as a minister and is attempting to derail development through baseless allegations and political theatrics. Referring to recent criticisms, Seethakka said Taraka Rama Rao's sister Kavitha has raised questions about him and the minister asked Rama Rao to introspect before pointing fingers at others. She dismissed his allegations as petty politics and urged him to behave like a constructive opposition leader. PN 10



**DELEGATION:** A delegation of placement officers representing the Government of Germany held a courtesy meeting with State Minister for Labour, Employment, Training & Factories Dr. Vivek Venkata Swamy. The visiting team comprised. Bianca Maria Kunz, Dzejna Hurtic, and Mr. Abdulrahman Altahleh, accompanied by senior representatives from GIZ India. The delegation is in Hyderabad as part of the ongoing Triple Win Project (TWP) — a joint initiative between the Germany and Government of Telangana being implemented through TOMCOM. The programme aims to provide free German language training and placement opportunities for qualified nurses from Telangana in reputed healthcare institutions across Germany. During the discussions, the Minister emphasized the importance of expanding such international collaborations to benefit other sectors, particularly ITI students under Germany's Ausbildung Programme. PN 12

**HEADLINES:**

1. Defence Minister Rajnath Singh approves utilisation of 303.62 crore rupees for various development works in Secunderabad Cantonment area.
2. Telangana handloom sector receives national recognition as two of its talented artisans were selected for prestigious National Handloom Awards-2024.

3. Labour Minister Vivek Venkata Swamy wants expansion of international collaboration with Germany in other sectors, particularly ITI students under Germany’s Ausbildung Programme.
4. The Haj Committee has officially opened application process for Haj 2026.

**ORDER**

RAJNATH – TUMMALA – DELEGATION – GADKARI – TRIBUTES -

**BREAK**

KTR – SEETHAKKA – HAJ – WEATHER – WOMEN’S T20 – DAY ARCHERY- OTHER ITEMS IF ANY…..